DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 18-04-2026

## ఉద్యోగుల నిరసన ర్యాలీ..

పిఆర్సి వెంటనే అమలు చేయాలి..

63 డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలి.

4





# గని నందు తప్పిన పెను ప్రమాదం..

మణుగూరు సింగరేణి ఏరియా కొండాపురం భూగర్భ గని నందు యం వి డ్రైవర్ గా విధులు నిర్వహించే రవి కుమార్ బుధవారం రాత్రి షిఫ్ట్ లో అజాగ్రత్తగా విధులు నిర్వహించడం మూలంగా పెద్ద ప్రమాదం తప్పడంతో పాటు గురువారం మొదటి, రెండవ షిఫ్ట్ లలో స్వాప్ సేవలు పూర్తిగా నిలిచిపోవడం వల్ల గని సింగరేణి రెగ్యులర్ కార్మికులతో పాటు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం నాడు గనినందు వర్క్స్ మెన్ కమిటి సమావేశం జరిగింది. ఆ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం నుంచి ఫిట్ సెక్రటరీ హోదాలో సమావేశానికి హాజరై మస్టర్ ను పొంది సమావేశ అనంతరం ఇంటికి వెళ్లిపోయిన రవి కుమార్, ఓ టి (అదనపు పని గంటలు ) పేరిట రాత్రి షిఫ్ట్ కు హాజరైనాడు..

8

- ఆప్టికల్ ఫైబర్ కేబుల్ తెగిపోవడంతో రెండు షిఫ్టు లలో నిలిచిన సాప్ సేవలు..
- లారీల GPS విధానం కోసం ఏర్పాటుచేసిన వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ స్తంభాలు ధ్వంసం..
- నిర్లక్ష్యంగా వాహనం నడిపిన సంఘం నాయకుడిపై విచారణ చేపట్టి..
- భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యం చర్యలు చేపట్టాలి.

గిరిజన పాఠశాలల్లో ప్రవేశాల

## పెంపే లక్ష్యం



- ఐటీడీఏ పీఓ బి. రాహుల్
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులకు దిశానిర్దేశం

భద్రాచలం ఏప్రిల్ 17 (డిడి9 వార్త)

రాబోయే విద్యా సంవత్సరంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను గణనీయంగా పెంచాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) బి. రాహుల్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక వసతి సౌకర్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఈ విషయంలో అశ్రద్ధ వహించే ఉపాధ్యాయులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

10

ప్రజాసమస్యలపై పట్టింపులేని

## ప్రజాపాలన..?



9

- మండల సభకు అరకొరగా అధికారులు హాజరు
- ప్రజల అర్జీలు చర్చించని పరిస్థితి
- తూ తు మంత్రంగా మారిన ప్రగతి ప్రణాళిక

## ఘనంగా మల్లూరుగుట్టపై నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు..



2

- మంత్రి సీతక్కకు ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానం

# కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సింగరేణి ఆసుపత్రి వద్ద బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టాలి..

- **యూనియన్ బ్యాంక్ మణుగూరు బ్రాంచి మేనేజర్ శివకృష్ణ చారి కి వినతిపత్రం అందజేసిన టి బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**




**మణుగూరు.ఏప్రిల్ 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు సింగరేణి ఏరియా ఆసుపత్రి రహదారి వెంబడి రోగుల సౌకర్యార్థం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మణుగూరు బ్రాంచి వారు బస్ షెల్టర్ నిర్మించాలని కోరుతూ మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు శుక్రవారం నాడు బ్రాంచి మేనేజర్ శివకృష్ణ చారి కి వినతి పత్రాన్ని అందించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మణుగూరు ఏరియా బ్రాంచి ప్రగతిలో మణుగూరు సింగరేణి ఏరియా కార్మికుల పాత్ర మరువలేనిదని ఆయన తెలిపారు. ఏరియా సంస్థ ప్రగతి కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేసే కార్మికులకు మణుగూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందించే సేవలు మరువలేనివి అని, వారు అందిస్తున్న సేవలకు మణుగూరు ఏరియా టి బి జి కె యస్ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి సంస్థ లో పని చేసే కార్మికులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో సాలరీ అకౌంట్ కలిగి ఉంటే సహజ మరణం పొందిన కార్మికులకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం అమలు చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. సింగరేణి సంస్థ ప్రగతి లో కీలక భూమిక పోషించే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు సహజ మరణానికి ప్రమాద బీమా పథకం అమలు చేసే అంశంలో ఆలోచన చేయాలని ఆయన తెలిపారు. బస్ షెల్టర్ నిర్మాణం వల్ల హాస్పిటల్ కు వచ్చే రోగులకు, వృద్ధులకు, మహిళలకు ఎండ, వాన నుంచి ఎంతో రక్షణ ఇస్తుందని ఆయన వినతి పత్రంలో పొందుపరచి అందించారు. టిబిజికెయస్ చేసిన విజ్ఞప్తి పై బ్యాంక్ మేనేజర్ సానుకూలంగా స్పందించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగెల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, పి కె నాగరాజు పాల్గొన్నారు.



# ఈనెల 20న జరిగే సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలీ..

- **సీఎం సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలి..**
- **ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..**

**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 18:**

ఈనెల 20వ తేదీ సోమవారం రోజున మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం కేంద్రంగా జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని శుక్రవారం రోజున ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో జూలపల్లి మరియు ఎలిగేడు మండల కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను సఫలం చేసే దిశగా కాంగ్రెస్ నాయకులు పని చేయాలని దిశా నిర్దేశం చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు, జూలపల్లి మండల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మల్లూరుగుట్టపై నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

- **మంత్రి సీతక్కకు ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానం**

**ఏటూర్ నాగారం క్రైమ్,ఏప్రిల్ 17,(డిడి9 వార్త):**

ములుగు జిల్లా లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన మల్లూరు గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఈ నెల 27వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ వెల్లడించింది.

యాదాద్రి తరహాలో పేరుగాంచిన ఈ క్షేత్రంలో ప్రతి సంవత్సరం జరిగే ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ సంవత్సరం కూడా భక్తుల సందడి భారీగా ఉండనుంది.

ఈ నెల 27న స్వామివారి కళ్యాణ మహోత్సవం (తలంబ్రాలు) ఘనంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే వరపూజ కార్యక్రమం పూర్తయింది. కళ్యాణం అనంతరం వారం రోజుల పాటు వివిధ ధార్మిక కార్యక్రమాలు, పూజలు, ఉత్సవాలు నిర్వహించనున్నారు.

ప్రస్తుతం మల్లూరుగుట్టపై ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలను కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**మంత్రి సీతక్కకు ఆహ్వానం**

ఈ బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖల మంత్రి సీతక్కకు దేవాలయ కమిటీ తరఫున ఈవో వీరస్వామి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.



# నల్లగుంటలో విజయవంతమైన హిందూసమ్మేళనం

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో హిందూ సమ్మేళనం ఉత్సవ కమిటీ అధ్యక్షులు జనగాం రవి అధ్యక్షతన సనాతన ధర్మ పరిరక్షణ ధ్యేయంగా పాలంపేట ఉపమండల పరిదిలో బాగంగా నల్లగుంటలో హిందూ సమ్మేళనం సమావేశం జరిగింది. ఎల్లారెడ్డిపల్లె, నల్లగుంట, పాలంపేట, రామానుజాపూర్, వెల్తుర్లపల్లె, నారాయణగిరిపల్లె ల నుండి సుమారుగా ఆరువందలకు పైగా హాజరైన సభకు ముఖ్య అతిథిగా శాంబవీ పీఠాధిపతి భువనగిరి బ్రహ్మశ్రీ శ్రీ శ్రీనివాస శర్మ జ్యోతిష్య శిరోమణి హాజరై తన అమూల్యమైన సందేశాన్నందించారు.మనమంతా హిందువులం హిందూ అనేది మతం కాదు హిందూ దర్మం ఇది ఒక జీవన విధానం మన సనాతన ధర్మం మనకందించిన గొప్ప జీవన విధానం హిందూ ధర్మం కాబట్టి ఇక్కడ పుట్టిన మనమంతా హిందూధర్మాన్ని ఆచరించాలి,ప్రచారం చేయాలి, ధర్మాన్ని కాపాడే వారసులు గా మనందరం కంకణం కట్టుకోవాలి. దీని కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ పంచ పరివర్తన నియమాలను తీసుకొచ్చింది.అవి 1. సామాజిక సమరసత. 2.పర్యావరణ పరిరక్షణ. 3.స్వ ఆధారితజీవనం. 4.పౌర విధుల ఆచరణ. 5.కుటుంబ ప్రబోధన్.కొన్ని శతాబ్దాలకు పూర్వం ఈ నియమాలతోనే ఉండి ఆచరించి భారతదేశ ఔన్నత్యం ప్రపంచానికి ఆదర్శమైంది.నేడు ఈ నియమాలు ఆచరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాం. సనాతన ధర్మాన్ని ఆచరించడం లేదు పక్కన పెడుతున్నారు. చాలా కష్టాల పాలౌవుతున్నారు.



మన సనాతన ధర్మానికి హాని తలపెట్టడానికి కుట్రలు జరుగుతున్నాయి. హిందువులంతా ఏకతాటిపైకి రావాలి.ధర్మ పరిరక్షణ జరుగాలని. గడప లోపల కులం గడప దాటితే మన మంతా హిందువులం అంటూ సందేశం ఇచ్చి జాగృత పరిచారు. శర్మిలారెడ్డి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించారు. విఘ్నష్ జీ మాట్లాడుతూ ప్రధానంగా పక్కదోవన పడుతున్న యువతను మేల్కొలిపే సందేశమిచ్చారు. సర్పంచ్ భూక్య శ్రీదేవి శంకర్ నాయక్ మాట్లాడతు ధర్మ ప్రచారంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. చివరిగా అధ్యక్షులు జనగాం రవిగారు మాట్లాడుతు మన సనాతన ధర్మం చాలా గొప్పది

ఈ రోజు మనం ఇక్కడ ఒక సాధారణ సమావేశం కోసం రాలేదు...

మన అస్తిత్వం, మన సంస్కృతి, మన ధర్మాన్ని కాపాడుకునేందుకు ఒకటిగా నిలబడటానికి వచ్చాం!

హిందూ ధర్మం అనేది కేవలం ఒక మతం కాదు...

ఇది వేల సంవత్సరాల చరిత్ర కలిగిన జీవన విధానం!

ఈ భూమి మీద శాంతి, సహనం, సత్యం, ధర్మం అనే విలువలను ప్రపంచానికి నేర్పిన మహోన్నత సంస్కృతి మనది!

"వసుధైవ కుటుంబకం" అని ప్రపంచాన్ని ఒక కుటుంబంగా చూసిన మనం...

ఈ రోజు మనమే మన విలువలను మర్చిపోతే, మన భవిష్యత్తు ఏమవుతుంది? మన శాస్త్రాలు మనకు ఏం చెబుతున్నాయి – భగవద్గీత లో శ్రీకృష్ణుడు చెప్పినట్లుగా:

"ధర్మం కోసం పోరాడటం అనేది ప్రతి ఒక్కరి కర్తవ్యం!"

ఈ రోజు మన ముందున్న పెద్ద సవాలు ఏమిటంటే...

మనలోనే ఐక్యత లేకపోవడం!

మనలో మనమే విభజించుకుంటే... మన బలం ఎలా పెరుగుతుంది?

అందుకే నేను మీ అందరికీ ఒకే ఒక పిలుపునిస్తున్నాను:

ఐక్యంగా ఉండండి!

ధర్మాన్ని కాపాడండి! మన సంస్కృతిని ముందుకు తీసుకెళ్లండి!

మన యువత ముందుకు రావాలి!

మొబైల్ ఫోన్లలో కాదు... సమాజ నిర్మాణంలో యాక్టివ్‌గా ఉండాలి!

మన పండుగలు, ఆచారాలు, సంప్రదాయాలు – ఇవన్నీ కేవలం పండగలే కాదు...

మన గుర్తింపు!

ప్రతి ఇంటిలో సంస్కృతి ఉండాలి...

ప్రతి హృదయంలో హిందుత్వం ఉండాలి!

మన పూర్వజులు మనకు ఇచ్చిన ఈ గొప్ప వారసత్వాన్ని కాపాడటం మన బాధ్యత!

మన పిల్లలకు మన ధర్మం, మన సంస్కృతి గురించి నేర్పడం మన కర్తవ్యం! ఈ రోజు ఇక్కడి నుండి ఒక సంకల్పంతో వెళ్లాలి "నేను మారుతాను... నా సమాజాన్ని మార్చుతాను!" మనం ఒక్కొక్కరం మారితే...

మన సమాజం మారుతుంది!

మన సమాజం మారితే...దేశం బలపడుతుంది!

**చివరిగా...**

**"ఐక్యతే శక్తి... ధర్మమే మన బలం!"**

జై హిందూ ధర్మం!

జై భారత్!

ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి వచ్చిన వివిధ గ్రామాల సర్పంచులకు ఈ కార్యక్రమ నిర్వాహకులు శిరుప సతీష్ కుమార్ భూక్య జవహర్ లాల్ రామగిరి శ్రీనివాస్ కొండ్ల కృష్ణమూర్తి గారికి ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి ఉపాధ్యక్షుడు మెరుగు మల్లయ్య గారు కాంతాల నరసింహా రెడ్డి గారు మార్క రాజు తంగళ్లపెల్లి శ్రీధర్ కామ రాహుల్ పుల్లూరి తిరుపతి రావు పిన్ రెడ్డి సంజీవ రెడ్డి సత్యపాల్ రెడ్డి పెంచాల దీపక్ మేరుగు కృష్ణమూర్తి పిన్ రెడ్డి రాజిరెడ్డి బొద్దిరెడ్డి భాగ్యమ్మ బొజ్జం జయ మందల శ్రీదేవి ఎలిగేటి కమల మరియు ఈ కార్యక్రమానికి అన్నదాత బైరెడ్డి భగవాన్ రెడ్డి పంచాయత్ రాజ్ శాఖ డైరెక్టర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కోలాట బృందాలు భజన మండలి భక్తులు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో ఉద్యోగుల నిరసన

**డీ డీ 9 వార్త, ములుగు :**

రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల సాధనే ప్రధాన లక్ష్యంగా టీజీజాక్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వెంకటాపూర్ మండలంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. ఉద్యోగులు తమ కార్యాలయాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేసి తదనంతరం ఉద్యోగ,ఉపాధ్యాయులు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వెంకటాపూర్ మండల తహసీల్దార్ శ్రీ గిరిబాబు గారికి మెమోరాండం సమర్పించనైనది.ప్రధానంగా ఉద్యోగ ఉపాధ్యాయ మరియు పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలలో రెండవ పిఆర్సి ని వెంటనే అమలుచేయాలనీ, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏ లను వెంటనే విడుదలచేయాలని , పెండింగ్లో ఉన్న డి ఏ,జీపీఫ్, సరెండర్




మరియు మెడికల్ బకాయిలు వెంటనే విడుదలచేసి రాష్ట్రములోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలనీ,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు వారికీ న్యాయ బద్దంగా రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ ఆ మెమోరాండంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు అడిచెర్ల రాజయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కమలాకర్,ఎస్ టి యు మండల బాధ్యులు శ్రీనివాస్,సతీష్ తపస్ మండల అధ్యక్షుడు నల్లా రాజిరెడ్డి రాష్ట్ర సెక్రెటరీ సల్లగొండ పద్మాకర్ రెడ్డి ఎన్జీవో మండల బాధ్యులు సనప రవి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కుందూరు సుబ్బారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు డి పూర్ణిమ, పి రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కే కిషోర్ బాబు, ఎస్ రవి, జూనియర్ లెక్చరర్ సంఘ బాధ్యులు ఈ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు బి రాజేందర్, కె నరేష్, ఏ శ్రీనివాస్, ఎం రేవతి, ఏ స్రవంతి, డి స్రవంతి ,టి సంధ్యారాణి,వి రాజేంద్రం, స్ శ్రీనివాస చారీ, ఎం ఐ స్ కోఆర్డినేటర్ స్ కరుణాకర్ ఐ ఈ ర్ టీ గంగాధర్,రాష్ట్రీయ పండిత పరిషత్ మండల బాధ్యులు కే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని పోరాటాలతో సాధించాం ఎవరి దయాదాక్షిణ్యాల మీద రాలేదు

- **తెలంగాణ రాష్ట్రాన్ని పోరాటాలతో సాధించాం**
- **బిఆర్ఎస్ మల్లంపల్లిమండల్ యూత్అధ్యక్షుడు మొర్రిరాజుయాదవ్**

**డీ డీ 9 వార్త, ములుగు :**




బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలి.

తెలంగాణ ఏర్పాటును దేశ విభజన తో పోలుస్తూ బిజెపి ఎంపీ తేజస్వి సూర్య వాక్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణ అస్తిత్వం పై ఏమాత్రం గౌరవ లేకుండా మాట్లాడడం సరియైన విధానం కాదు అని మొర్రిరాజుయాదవ్ అన్నారు. పోరాటాల ద్వారా ఎంతో మంది అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్ పాక్ విభజనతో పోల్చడం మూర్ఖత్వం మరియు తెలంగాణ ప్రజలను, పోరాటాన్ని అవమానించడంగానే భావించాల్సి ఉంటుంది. ఇలాంటి తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము . తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా ఎవరు మాట్లాడిన సహించబోమని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తెలంగాణ ప్రజలు ఎప్పటికీ క్షమించబోరని ఇది తెలంగాణ ప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి దయ దక్షిణాల మీద ఎవరి బిక్ష వాళ్లనో రాలేదని తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మరియు తెలంగాణ ప్రజల పోరాటం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుంచుకోవాలని తెలియజేయడం జరిగింది. తేజస్వి సూర్య వాఖ్యలు తెలంగాణ రాష్ట్రం మీద బీజేపీ అక్కసును తెలియజేస్తుందని అన్నారు. నిండు సభలో తెలంగాణ ను అవమానిస్తూ మాట్లాడినా సభలోనే ఉన్న బీజేపీ ఎంపీలు ఖండించకపోవడం చాలా దురదృష్టకరం. ఈ ప్రాంత ప్రజల తరపున మాట్లాడాల్సిన వారు మౌనంగా ఉండటం దేనికి సంకేతం. బీజేపీ కి ఈ ప్రాంత ప్రజల పట్ల ఉన్న చిన్నచూపును ఈ ప్రాంత ప్రజల ఓట్లతో పార్లమెంటుకుపోయిన నాయకులు కనీసం స్పందించకపోవడం చాలా విడ్డూరంఅని అన్నారు.



## మా కిరాయి ఇంట్లో కాళ్లు సాపుతే బోళ్లు తాకుతాయి

- **మహంకాళి స్వామి మేయర్ కి మంద కొమురమ్మ కాలనీవాసుల విజ్ఞప్తి.**

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 18:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ పక్కన జరుగుతున్న మంద కొమరమ్మ కాలనీ దీక్షలు ఏడవ రోజుకు చేరుకోగా కాలనీవాసులు అందరు కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకొని మేయర్ మహంకాళి స్వామి కి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడంతో దానికి మేయర్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నెల నెల కిరాయి కట్టలేక, చిన్న పాటి గదిలో పెద్ద కుటుంబంతో నానా అవస్థలు పడుతున్నామని మమ్మల్ని ఆదుకోండి అని కాలనీవాసులు మేయర్ కి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద రవికుమార్, కర్నూరి ధర్మేందర్, పల్లె బాపు మాదిగ, రాసపల్లి రవికుమార్, కొండ్రా అరుణ, అంబాలా ఆర్చన, మచ్చ సుజాత, రొంటాల రాధా, కాజీపేట రాజయ్య, కాజీపేట సదానందం, మైస రవీందర్,ఆవునూరి గౌరి, మడిపల్లి దశరథం, కాంపెల్లి శ్రీనివాస్, మాతంగి కుమార్, రాచర్ల రాజేశం,మారుమూల కుమార్, పుల్లూరి కొమురయ్య, ఈర్ల రవి,రామంచ సరోజన, ములుగురు పోచమ్మ,సాతురి కృష్ణ, కనకం సుగుణ, శ్యాం కుమార్, రాజ్ కుమార్ జీడి శ్రీనివాస్ సుజాత అంజలి నరసమ్మ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## అక్రిడిటేషన్ కార్డుల జారీపై అపోహలు వద్దు

- టి. యు. డబ్ల్యూ.జే (ఐ. జే.యూ ) ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ అహ్మద్, ఉపాధ్యక్షులు బేతి సతీష్

**డీ డీ 9 వార్త, ములుగు :**
అక్రిడిటేషన్ కార్డుల జారీపై జర్నలిస్టులకు అపోహలు వద్దని, ప్రస్తుతం జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎవ్వరూ నమ్మ వద్దని టి యు డబ్ల్యూ జే( ఐ జే యు) ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ అహ్మద్, ఉపాధ్యక్షులు బేతి సతీష్ లు అన్నారు. శుక్రవారం వారు ములుగు లో మీడియా తో మాట్లాడారు..252జీవో ద్వారా గతంలో మాదిరిగా అందరికీ కార్డులు అందుతాయని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రధాన మీడియాతో పాటు చిన్న పత్రికలకు కార్డులను కుదిస్తారని జరుగుతున్న ప్రచారాన్ని, జర్నలిస్టులలో నెలకొన్న ఆందోళనను మీడియా అకాడమీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. గతంతో పోల్చుకుంటే ఈసారి కార్డుల జారీ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని చెప్పారని వెల్లడించారు. మేడారం, రామప్ప వంటి చారిత్రక, దర్శనీయ ప్రదేశాల నుంచి రిపోర్ట్ చేసే విధంగా ఆ ప్రాంతం పేరిట నూతన కార్డులు ఇచ్చేలా ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరూ ఆన్లైన్ చేసుకోవాలని కోరారు.



## మీడియా అకాడమీ ఛైర్మెన్ కు సన్మానం

**భూపాలపల్లి ఏప్రిల్ 17 ( డిడి 9 వార్త )**
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐ జే యు ) భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.

జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతు శ్యామ్ నేతృత్వంలో హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ హాలి ఆద్వర్యంలో నిర్వహించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఈ సన్మానం చేశారు. శ్రీనివాస్ రెడ్డి రెండవసారి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, జర్నలిస్టులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం అధిక సంఖ్యలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం, మీడియా రంగ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలను జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్‌కుమార్ అభినందించారు.

భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా జాక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసన

- భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం



**డీ డీ 9 వార్త, ములుగు :**
రాష్ట్ర జేఏసీ చైర్మన్ జగదీశ్వర్ మరియు ఏలూరి శ్రీనివాస్ రావు గారి పిలుపుమేరకు TGEJAC ఉద్యమ కార్యచరణలో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ పోలురాజు మరియు కన్వీనర్ ఎం. సంపత్ రావు గార్ల ఆధ్వర్యంలో నాలుగు ప్రధాన డిమాండ్లు మరియు 63 డిమాండ్ల సాధన కొరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం భోజన విరామంలో చేపట్టడం జరిగింది.

**4 ప్రధాన డిమాండ్లు**

జూన్ 2 వరకు 51% ఫిట్మెంట్ తో PRC అమలు చేయాలి

పెండింగ్ బిల్లులను ఏక మొత్తంగా చెల్లించాలి

మే 1 నుండి హెల్త్ కార్డు అమలు చేయాలి

CPS రద్దు చేసి OPS ను పునరుద్ధరించాలి. 2003 DSC ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేయాలి.

ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భోజన విరామ సమయంలో అన్ని విభాగాల నుండి ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్లు పాల్గొన్నారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచిన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను ఒక్కటి కూడా పరిష్కరించకపోవడం, కమిటీలతో కాలయాపన చేయడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం ముందుంచిన ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా భాగస్వాములేనని, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసేది ఉద్యోగులేనని, ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో పనిచేసే ఉద్యోగులే ఎక్కువ సమయాన్ని ఎనిమిది గంటల వరకు పనిచేస్తున్నామన్నారు.

అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ గారికి మెమోరాండం అందజేయడం జరిగింది నిరసన ప్రదర్శన అనంతరం గౌరవ జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి గారికి ఉద్యోగుల డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది.

ఈ నిరసన కార్యక్రమంలో TGEJAC కో కన్వీనర్ వేంయాకుబ్ రెడ్డి ( PRTU), కో చైర్మన్లు వాసుదేవా రెడ్డి, (TSUTF), ఎం ఆదిరెడ్డి (DTF), సతీష్ కుమార్ (STUTS), పోడం సమ్మయ్య (TSUTF) రాజు నాయక్ (TRTF), ఏ రవికాంత్ (CPSEU), సారయ్య, పెన్షనర్స్ అసోసియేషన్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ కందుల జీవన్ కుమార్ (TGO), మేడి చైతన్య (TNGO), ఫోర్త్ క్లాస్ అధ్యక్షులు గుగులోతు రమేష్, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, టీజీవో నాయకులు ఎం ప్రకాష్ కే కొమురయ్య ఎం రాజు, కే శిరీష, యశ్వంత్, డి రాజు దుర్గారావు, బి బాలయ్య, టి సారంగపాణి రహీం హైమద్ , అప్పలనాయుడు, టీఎన్జీవో నాయకులు భూకే లాల్ నాయక్, అంబి కుమారస్వామి, వి ఉదయ్ కుమార్ రెడ్డి, ప్రదీప్, నరేష్, పిట్టల రవి, పరంసింగ్ , ప్రనూష, రమాదేవి, కవిత, లక్ష్మీనారాయణ, తేజస్విని మరియు ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయ లు కార్మికులు , పెన్షనర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల నిరసన ర్యాలీ..

- పిఆర్సి వెంటనే అమలు చేయాలి..
- 63 డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలి.

**ఏప్రిల్ 17 డిడి9 వార్త వెంకటాపురం.**
వెంకటాపురం మండల కేంద్రంలో తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ & పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తమ డిమాండ్లపై మెమొరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు తెలంగాణ రెండో పి ఆర్ సి ని 51 శాతం ఫిట్మెంట్తో వెంటనే అమలు చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమును త్వరగ తిన ప్రారంభించాలని, పెండింగ్ లో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశాయి. అదేవిధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలని కోరారు. మొత్తం డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.జయరాం, జి. రాందేవ్, శోభన్, రాజేశ్వరరావు, వెంకట్, వెంకన్న, రెవెన్యూ శాఖ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.




## దళితుడిని బ్లాక్ మెయిల్ చేసి వేదిస్తున్న జగదీష్ పై చర్యలు తీసుకోవాలి

- టి ఏమార్పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు గాజర్ల రాజు మాదిగ

**మంగపేట, ఏప్రిల్ 17డీడీ 9 వార్త**
మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన సిద్దబత్తుల జగదీశ్వర్ రావు గత కొంతకాలంగా మా దళిత సామాజిక కులానికి చెందిన మేడిపల్లి వెంకటేశ్వర్లు అతని భార్య వినోదా దేవిని అనేక రకాలుగా బెదిరింపులకు గురిచేస్తూ లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తూ మానసికంగా ఇబ్బంది పెడుతున్నాడని టి ఏమార్పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు గాజర్ల రాజు మాదిగ ఆరోపించారు. ఈ సందర్భంగా గాజర్ల రాజు మాదిగ మాట్లాడుతూ మా దళిత సామజిక కులానికి చెందిన వేంకటేశ్వర్లు అతని భార్య వినోదా దేవి భూమి లేకున్నా అక్రమంగా భూమి ఉన్నట్లు ప్రభుత్వ పథకాలు పొడుతున్నారని ఆరోపిస్తూ బెదిరిస్తున్నాడని మండిపడ్డారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి సమాజంలో ఉన్న గుర్తింపుని చూసి ఓర్వలేక వేంకటేశ్వర్లు అతని కుటుంబం పై బూరుదజల్లే ప్రయత్నం చేస్తున్నాడు అని రాజు అన్నారు. సిద్దబత్తుల జగదీశ్వర్ రావు సొంత తండ్రిని ఓర్వలేక అతని పై కూడా దాడి చేసి ఇంట్ల నుండి వెళ్లగొట్టాడు.ఇతని పై గతంలో రౌడీ షీటర్ కేసు కూడా ఉంది. నేను మంత్రి పి ఏ అని చెప్పుకుంటూ గతంలో అనేక అక్రమాలు చేసింది నువ్వు కదా జగదీష్? నువ్వు చేసిన పనులు మంత్రి కి తెలిసి నీకు అనేక సార్లు కాంగ్రెస్ పార్టీ వార్నింగ్ కూడా ఇచ్చింది అది తెలుసుకొని మాట్లాడు ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే మా దళిత సంఘం ఊరుకునేది లేదు అని అన్నారు. వెంకటేశ్వర్లు భూమి లేకున్నా పట్టా పాసుబుక్ పొందితే అధికారులు విచారణ చేసి నిజం నిరూపణ అయితే చట్ట ప్రకారం వారు చర్యలు తీసుకొంటారు కానీ నీకెందుకు? ని భూమి ఏమైనా ఆక్రమించుకొన్నాడా వెంకటేశ్వర్లు ? గతంలో మా దళితుడైనా వెంకటేశ్వర్లు నుండి మీ కూతురు పెళ్ళికి, ఇల్లు కొనడానికి, ట్రాక్టర్ ఫైనాన్స్ కోసం దళితుల సహాయం కోరిన సంగతి మరిచిపోయావా జగదీష్? కావాలని కక్ష కట్టి మా దళితున్నీ సమాజంలో ఇబ్బందులకు గురించేస్తే చట్టప్రకారం న్యాయ పోరాటం చేస్తామని అని రాజు హెచ్చరించారు.



# కోర్టు కోసం న్యాయవాదుల దీక్ష 10వ రోజు

- **జిల్లా కేంద్రంలోనే కోర్టు నిర్మాణం చేయాలంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి**
- **మద్దతు తెలిపిన కట్కూరి సందీప్**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 17 (డిడి9 వార్త):** జిల్లా కేంద్రంలో కొత్త కోర్టు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా న్యాయవాదులు చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారం 10వ రోజుకు చేరుకుంది. జిల్లా కోర్టు ఆవరణలో కొనసాగుతున్న ఈ దీక్షలో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

జిల్లా కేంద్రంలోనే కోర్టు నిర్మాణం జరిగితే అన్ని వర్గాల ప్రజలకు సులభంగా న్యాయసేవలు అందుబాటులోకి వస్తాయని న్యాయవాదులు తెలిపారు. న్యాయస్థానాల గౌరవాన్ని కాపాడేలా సరైన ప్రదేశంలో కోర్టు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పదిరోజులుగా కొనసాగుతున్న దీక్షలో భాగంగా న్యాయవాదులు తమ డిమాండ్లపై కట్టుబడి ఉన్నారు. సమస్య పరిష్కారం వరకు దీక్ష కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ రోజు జరిగిన దీక్షలో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కట్కూరి సందీప్ పాల్గొని న్యాయవాదులకు మద్దతు తెలిపారు. ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే కొత్త కోర్టు మంజూరు చేసి జిల్లా కేంద్రంలో నిర్మాణం చేపట్టాలని న్యాయవాదులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. డిమాండ్ నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపిన న్యాయవాదులు







# గోల్డెన్ అవర్లో స్పందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు

- **ప్రాణం – మరణం మధ్య ఒక్క గంటే గ్యాప్...**
- **ఒక ప్రాణానికి అండగా నిలవండి: సీఐ ఇంద్రసేనారెడ్డి పిలుపు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 17 (డిడి9 వార్త):** రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారు. ఈ సమయంలో సరైన చికిత్స, తక్షణ స్పందన అందితే ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సీఐ తెలిపారు. గాయపడిన వారికి వెంటనే ఫస్ట్ ఎయిడ్ అందించడం, రక్తస్రావాన్ని నియంత్రించడం, సురక్షితంగా ఆసుపత్రికి తరలించడం వంటి అంశాలపై సిబ్బందికి వివరించారు.

ప్రమాద స్థలంలో ఉన్నవారు భయపడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, అంబులెన్స్ సేవలకు సమాచారం ఇవ్వడం, బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం వంటి చర్యలు కీలకమని సూచించారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, అలాగే అత్యవసర పరిస్థితుల్లో సహాయం చేసేందుకు ముందుకు రావాలని సీఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు, వీ లవ్ ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు పెంచాలి – లేకపోతే భారీ నిరసనలు

- **రైతుల ప్రయోజనాలపై నిర్లక్ష్యం సహించం: పన్నాల ఎల్లారెడ్డి హెచ్చరిక**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 17 (డిడి 9 వార్త)** మండలంలో "పిఎసిఎస్ " ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తగిన సంఖ్యలో పెంచి రైతులకు సౌకర్యం కల్పించాలని గోవిందరావుపేట పిఎసిఎస్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల ఎల్లారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీని కోరారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, గతంలో ప్రతి సీజన్‌లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా సుమారు 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరణను సమర్థవంతంగా నిర్వహించేవారని తెలిపారు. దీంతో రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమీప కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించుకునే వీలుండేదన్నారు.

అయితే ఈసారి రబీ సీజన్‌లో పిఎసిఎస్‌కు కేవలం ఐదు కేంద్రాలు మాత్రమే కేటాయించడం తీవ్ర అన్యాయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం కారణంగా రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి ధాన్యం అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

మహిళా సంఘాలకు అధిక సంఖ్యలో కేంద్రాలు కేటాయిస్తూనే, పిఎసిఎస్‌కు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం సరికాదని ఎల్లారెడ్డి అన్నారు. అన్ని వర్గాల రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమతుల్యంగా కేంద్రాల కేటాయింపు జరగాలని సూచించారు.



పస్రా-మొద్దులగూడెం ప్రధాన రహదారిలోని జాగిదారి బుర్ర, రాంపూర్ ప్రాంత రైతులకు అనుకూలంగా పస్రా గ్రామ శివారులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో రైతులు వరి పంట పండిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ రబీ సీజన్ కోసం రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకునే విధంగా ముందుగానే కేంద్రాన్ని సిద్ధం చేసి, రైతులకు నీడ కల్పించేందుకు గుడిసె ఏర్పాటు చేసి, ధరలపై అవగాహన కల్పించే బ్యానర్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే కొంతమంది ఆ గుడిసె, బ్యానర్లను తొలగించడం సరైన పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు. రైతుల సౌకర్యాలను భంగపరిచే ఇలాంటి చర్యలు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. రైతులు ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి ఆరబెడుతున్న సమయంలో కొందరు మహిళా సంఘాలకు చెందిన వారు ఆ కేంద్రాన్ని తమకే కేటాయించాలని ఫిర్యాదులు చేయడం అన్యాయమని ఎల్లారెడ్డి పేర్కొన్నారు. రైతుల అవసరాలను పక్కనపెట్టి ఇలాంటి చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పిఎసిఎస్‌కు మరిన్ని కొనుగోలు కేంద్రాలు కేటాయించి, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని అధికారులను కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ముగిసిన మార్కెట్ వేలంపాట..

- **మళ్లీ వాయిదా పడ్డ జంతువద, బందెలదొడ్డి వేలంపాట.**

**ఏప్రిల్ 17 డిడి నైన్ వార్త వెంకటాపురం.** వెంకటాపురం మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ నందు శుక్రవారం సర్పంచ్ తాటి సరస్వతి, పంచాయతీ అధికారి జమ్మిలాల్ ఆధ్వర్యంలో మార్కెట్, జంతువద, బందెల దొడ్డి వేలం పాటలు నిర్వహించబడ్డాయి. గతంలో రెండుసార్లు వేలంపాట నిర్వహించగా సరైన ధర రాకపోవడంతో వాయిదా పడిన మార్కెట్ ఆసిల్ పాట ఈసారి అత్యధికంగా 5,56,000 రూపాయలకు కాంట్రాక్టర్ పాట దక్కించుకోవడం జరిగింది. జంతువుల శాల, బందెలదొడ్డి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఎవరు వేలంపాట పడకపోవడంతో మరల వాయిదా పడ్డాయి. ఈ రెండిటికి మరలా వేలంపాట ఎప్పుడు అనేది త్వరలో తెలియజేస్తామని గ్రామ పంచాయతీ సెక్రెటరీ కార్తీక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల నేతల నిరసన

- **నిరసనలో పాల్గొన్న టిజిఈ జెఏసి బోనకల్**

**బోనకల్,ఏప్రిల్17,(డీడీ9 వార్త):** ఉపాధ్యాయ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీజీఈజెఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించి మండల తహసిల్దార్ ఆర్ రమాదేవికి 64 డిమాండ్లతో కూడిన మెమోరాడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రత్నాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పిఆర్సి ని వెంటనే 51% ఫిట్మెంట్తో అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డిఎలను విడుదల చేయాలని, హెల్త్ స్కీమును వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, గురుకుల పాఠశాలల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం స్కేల్ ఇవ్వాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు నెలకు 1500 కోట్లు అయినా కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సదా బాబు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, పిఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కాంతారావు, కె రామ్మోహన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సెక్రెటరీల సంఘం నాయకులు ఎస్కే సైదులు,టీఎస్ మండల యుటిఎఫ్ ఉపాధ్యక్షులు, పి. గోపాలరావు, మండల కోశాధికారి పి .నరసింహారావు, మండల ఉపాధ్యక్షురాలు సౌభాగ్య లక్ష్మి, టిపిటిఎఫ్ నాయకులు యాకూబ్ పాషా, నరేంద్ర సింహ, పిఆర్టియు నాయకులు ఝాన్సీ, యుటిఎఫ్ నాయకులు అల్వాల నాగేందర్, ఎం నాగ మహేష్, కే లక్ష్మణరావు, , పీజీహెచ్ఎంఏ నాయకులు గోపీచంద్, సిహెచ్ కోటేశ్వరరావు శ్రీరామారావు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ.**

**మణుగూరు.ఏప్రిల్ 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 20 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.15 లక్షల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన వారికి తక్షణ ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా ప్రభుత్వం తమతోనే ఉందని ఆయన భరోసా ఇచ్చారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఎన్టిపిసి సిఎస్ఆర్ ఆధ్వర్యంలో విద్యార్థినిల కోసం మెగా మెడికల్ క్యాంప్

- **253 మంది విద్యార్థినులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 17 (డిడి9 వార్త):**

గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జెమ్)-2026 కార్యక్రమంలో భాగంగా ఎన్టిపిసి లోని కాకతీయ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన వైద్య పరీక్షల శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో జెమ్ కింద ఎంపికైన మొత్తం 253 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్టీపీసీ హెచ్ఆర్‌సీఎస్ఆర్ విభాగం ఆధ్వర్యంలో, ధన్వంతరి ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. బాలికల ఆరోగ్యం, శ్రేయస్సు పరిరక్షణతో పాటు ప్రారంభ దశలోనే ఆరోగ్య సమస్యలను గుర్తించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో విద్యార్థినులకు సాధారణ శారీరక పరీక్షలు, కంటి పరీక్షలు, ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ప్రతి విద్యార్థినిని వైద్యులు పరిశీలించారు. పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, నివారణాత్మక వైద్య విధానాలపై



వైద్యులు సూచనలు అందించారు. బాలికల్లో ఆరోగ్యకర జీవనశైలిపై అవగాహన పెంపొందించడంపై దృష్టి సారించారు. జీఈఎం కార్యక్రమం ద్వారా బాలికల సమగ్రాభివృద్ధికి ఎన్టీపీసీ కట్టుబడి ఉందని, ఆరోగ్యంవిద్యసాధికారత అంశాల్లో ముందంజలో కొనసాగుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఇంత సమగ్రంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించినందుకు పాల్గొన్న విద్యార్థినులు, సిబ్బంది ఎన్టీపీసీ యాజమాన్యాన్ని అభినందించారు.



## నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

**గోవిందరావుపేట, ఏప్రిల్ 17( డి డి 9 వార్త)**

తెలంగాణఉద్యోగులసంఘాల జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యల సాధనకై శుక్రవారం గోవిందరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఉద్యోగులు నిరసన చేపట్టారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి తమ డిమాండ్లకు మద్దతుగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు – అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..

**మణుగూరు.ఏప్రిల్ 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నాడు నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ మరియు అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున



మొత్తం 70 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అలాగే అంగన్వాడీ టీచర్లకు 45 స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అద్దంకి నరేష్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్,మరియు ఇతర శాఖల అధికారులు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, అలాగే ఇతర నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఆదివాసీ మహిళల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**చర్ల, ఏప్రిల్ 17 (డిడి9 వార్త )**

చర్ల మండలంలోని కలివేరు గ్రామ పంచాయతీలో గల ఆదివాసీ మహిళల పేరిట ఇసుక సొసైటీ ఏర్పాటు చెయ్యాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. కలివేరు గ్రామంలో ఆదివాసీ మహిళల పేరిట ఇసుక సొసైటీ ఏర్పాటు చేసి ఆదివాసీ మహిళలు జీవనోపాధి పొందె లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా అండదండలు అందించాలని ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ



భద్రాచలం ఐటీడీఏ ద్వారా ప్రత్యేక నిధులు విడుదల చేయ్యలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం నుండి సరైన ఆర్థిక సహకారం ఇవ్వకపోతే ఆదివాసీ మహిళలు ప్రైవేట్ కాంట్రాక్టర్లను,బినామీలను మధ్యవర్తులను, గిరిజనేతరలను నమ్మి మోసపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ విషయమై భద్రాచలం ఐటీడీఏ పీవో దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## ప్రజా పాలనలో రైతుల గోస ప్రభుత్వానికి పట్టదా?

- **ధాన్యం కొనుగోలుపై ఆరా తీసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**పాలకుర్తి ఏప్రిల్ 17(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు

ఈ సందర్భంగా అక్కడున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు ధాన్యం కొనుగోలు ఎలా జరుగుతోందని ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు రైతులు తెలిపిన వివరాల ప్రకారం కేంద్రంలో వడ్లు అరబోసి 10 రోజులు అయినా కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదని అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు దీంతో



వెంటనే స్పందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు జనగాం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో ఫోన్‌లో మాట్లాడి రైతుల ధాన్యం కొనుగోలు తక్షణమే ప్రారంభించాలని కోరారు అలాగే లారీలు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి దేవరుప్పుల మండలంలోని కేంద్రాల్లో ఈరోజు నుంచే ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, దేవరుప్పుల మండల బీఆర్ఎస్ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు



# మేడారం ప్రధాన పూజారి దందాలు అక్రమ వసూళ్లపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి

- భూ నిర్వాసితులకు మరియు మేడారం గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు సమకూరే విధంగా సహకరించాలని జిల్లా అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి
- మల్యాల మనోహర్
- ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి*



**డీ డీ 9 వార్త, ములుగు :**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రధాన పూజారి పేరుతో చేసే అరాచకాలకు హద్దు అదుపు లేకుండా సమ్మక్క తల్లి పేరు ప్రతిష్టలకే భంగం కలిగించేలా ప్రవర్తిస్తున్న సిద్దబోయిన జగ్గారావును ప్రధాన పూజారి పదవి నుండి తొలగించాలి.

మేడారం ప్రధాన పూజారి సిద్ధబోయిన జగ్గారావు మరియు అతని అనుచరుడు గిరిజనేతరుడైన ముదురుకోల సదానందం అనే వ్యక్తులు స్థానిక గిరిజనుడైన మల్లెల లింగరాజు భూమి కబ్జాకు ప్రయత్నిస్తూ తన అనుచరులతో బెదిరింపులకు గురి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని డిసెంబర్ 8 2025లో ములుగు జిల్లా ఎస్పీ గారి ఆఫీసులో మరియు డిఎస్పీ గారి ఆఫీసులో కంప్లైంట్ ఇవ్వటం జరిగింది తన అనుచరుడైన ముద్రకొల సదానందం మాకు సంబంధించిన భూమిని అక్రమంగా రెంటుకి ఇచ్చి అడ్డుకోబోయిన మాపై స్థానికులతో దాడి చేయించడానికి బెదిరింపులకు గురి చేయడం జరిగిందని ములుగు జిల్లా ఎస్పీ గారు ఆఫీసులో మరియు డిఎస్పీ గారు ఆఫీసులో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది

కంప్లైంట్ ఇచ్చి 4 నెలలు గడిచినా కానీ ఇంతవరకు నిందితులపై ఇలాంటి చర్యలు తీసుకోలేదు స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు స్పందించి బాధితులకి న్యాయం చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది ఇప్పటివరకు పేదలకు న్యాయం చేయాల్సిన జిల్లా యంత్రాంగం పోలీసులు మంత్రివర్యులు చర్యలు తీసుకుపోవడానికి కారణం ఏమిటి మంత్రి గారి అండదండలతోనే మేడారంలో ఇన్ని దందాలు చేస్తున్నారా అనే కోణంలో ప్రజలు అనుమానం వ్యక్తపరుస్తున్నారు. గ్రామపంచాయతీకి ప్రభుత్వానికి ఆదాయం రాకుండా టెండర్ల నిర్వహణ ఒకే వ్యక్తి చేతిలో ఉండడానికి గల కారణం ఎవరు. 250 కోట్ల అభివృద్ధి పనులలో రోడ్డు వెడల్పుల్లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా అధికారులకు మంత్రులకు చెడు పేరు తెచ్చే విధంగా రైతుల పేర్లు బయట పెట్టకుండా ఉన్న ప్రధాన పూజారి. తరతరాలుగా వస్తున్న వనం దేవార ను అవమానించి వనంగుట్ట నుంచి రావాల్సిన వనం ను చరిత్ర ను సాంప్రదాయాన్ని విస్మరించి వేరే గుట్ట నుంచి తీసుకురావడం, మేడారంలో కొన్ని ఇల్లు బఫర్ జోన్ లో ఉన్నాయి వాటిని తీసివేయాలని నోటీసులు ఇవ్వడం వారి అభివృద్ధిని ఓర్వలేని ఓ పెద్దమనిషి చేసిన పని అని స్థానికులు అనుకోవడం, 30 ఎకరాల ఫారెస్ట్ భూమిని ఆక్రమించిన జిల్లా అటవీ శాఖ అధికారి స్పందించకపోవడం కోర్టు ఆర్డర్ ను సైతం లెక్క చేయకపోవడం పూజారులు వారి వంశపారంపర్య ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ను పరిశీలించిన తర్వాతనే వారికి హుండీలో వాటా వన్ బై థర్డ్ పంచాలని కోర్టు ఆర్డర్ ఆర్డర్ ను ధిక్కరించడం, స్థానిక గిరిజన పూజారుల ఆడబిడ్డలు కొబ్బరికాయలు అమ్ముకోవాలన్న పూజార్ల సంఘానికి ఒకరికి 5000 చొప్పున వసూలు చేయడం ఇన్ని దందాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు, జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులు ఎవరో అతని వెనుక ఉండి నడిపిస్తున్నారని కోణంలో స్థానికుల ఊహాగానాలు గిరిజనుల మధ్య ఇన్ని దారుణాలు జరుగుతున్న పేదలను రక్షించాల్సిన జిల్లా యంత్రాంగం కొంతమంది నియంత నిందితులను కాపాడడానికి కారణం ఎవరు? గ్రామపంచాయతీకి ప్రభుత్వానికి టెండర్ల ద్వారా రావలసిన ఆదాయాన్ని శానిటైజేషన్ అభివృద్ధి పనులకు ఉపయోగించే విధంగా టెండర్ల నిర్వహించాలని జిల్లా యంత్రాంగాన్ని ప్రజాప్రతినిధులను కోరుకుంటున్నాం. అతని అరాచకాలపై త్వరగా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం.

# పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

- కుర్రి నాగేశ్వరరావు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు.



**మణుగూరు.ఏప్రిల్ 17 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది ఎవరి దయాదాక్షిణ్యాల మీద, ఎవరి దయతోను రాలేదని కెసిఆర్ గారి అకుంఠిత దీక్షతోనే సాధ్యం అయిందని బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు స్పష్టం చేశారు.2001లో టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా తెలంగాణ ప్రజలంతా కుల మత భేదాలకు అతీతంగా కేసీఆర్ గారు సబ్బండ వర్గాల ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటాలు, ప్రజా ఉద్యమాల ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమని అనేకసార్లు ప్రజాస్వామ్యంలో ఓటు ద్వారా ఎమ్మెల్యే ఎంపీ పదవులు గెలుపొంది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ఆ యొక్క పదవులను తృణప్రాయంగా త్యాగం చేసి రాజీనామాలు చేసినటువంటి సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి.

ఇలాంటి సుదీర్ఘమైన పోరాటానికి, కేసీఆర్ యొక్క రాజనీతికి తలోగ్గి, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయక తప్పదు అన్నట్లు గా భావించి కేంద్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మెడపై కత్తి పెట్టి ఉధృతంగా ఎగిసిపడే తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వచ్చినటువంటి నాయకుడు కేసీఆర్ గారు.అటువంటి విది లేని పరిస్థితులలోనే తెలంగాణ వచ్చింది తప్ప,ఈ యొక్క కాషాయ జెండా ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడిన విధంగా ఏ ఒక్కరి దయాభిక్ష మీద తెలంగాణ ఏర్పడలేదు. ఇలాంటి దిక్కుమాలిన కారుకూతలు మాట్లాడినటువంటి ఎంపీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి అని బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు

# భిక్షపతి స్మారకార్థం చలివేంద్రం ప్రారంభించిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

**జనగామ, ఏప్రిల్ 18 (డిడి 9 వార్త) బ్యూరో**

బొల్లం భిక్షపతి గారి స్మారకార్థం ఆయన కుమారుడు, మాజీ జడ్పీటీసీ బొల్లం అజేయ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి పరిస్థితుల్లో చల్లని త్రాగునీరు అందించడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజలకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ప్రజాసేవే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆయన సూచించారు. భిక్షపతి గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.



ఈ సందర్భంగా స్థానికులు రఘునాథపల్లి మాజీ జడ్పీటీసీ బొల్లం అజేయ్ సేవలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దుబ్బాక హరీష్ గౌడ్, విజయ్‌తో పాటు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉద్యోగులు పెన్షనర్ల సమస్యల పై తహసీల్దార్‌కు వినతి

**పాలకుర్తి ఏప్రిల్ 17(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండల TGEJAC (తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు రాష్ట్ర కమిటీ (07042026) తీర్మానం మేరకు ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు

☐ 2వ పి.ఆర్.సి.ని 51% ఫిట్మెంట్‌తో జూన్ 2లోపు అమలు చేయాలని,

పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.13,000 కోట్ల బిల్లులను విడుదల చేయాలని,

ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు (EHS) అమలు చేయాలని,

CPS రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (OPS) పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు

అలాగే మిగిలిన పెండింగ్ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల, జిల్లా యూనియన్ నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్వహించిన హెచ్ డి ఎస్ సమీక్షా సమావేశం..

- ఆసుపత్రిలో ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎమ్మెల్యే పాయం ప్రశంసలు.

**మణుగూరు.ఏప్రిల్ 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నాడు హెచ్‌డీఎస్ (Hospital Development Society) సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రి పనితీరును సమీక్షించారు.

సమావేశంలో ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, సిబ్బంది పనితీరు వంటి అంశాలపై సవివరంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం ఆసుపత్రి అందిస్తున్న సేవలను హృదయపూర్వకంగా అభినందిస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు తాను కట్టుబడి ఉన్నానని, ప్రభుత్వ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

అదేవిధంగా, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం. గౌరీ ప్రసాద్, ఎంఆర్‌ఓ నరేష్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కోర్స ఆనంద్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పస్రా ,ఎస్సై తాజుద్దీన్



**గోవిందరావుపేట,ఏప్రిల్ 17( డి డి 9 వార్త)**

పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పస్రా ఎస్సై తాజుద్దీన్ సూచించారు. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ఉదయం పది ,గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు.

ఈ సమయంలో అత్యవసరం తప్ప బయటకు వెళ్లకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇంట్లోనే ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. బయటకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో గొడుగు లేదా టోపీ ఉపయోగించుకోవడంతో పాటు చల్లని నీరు తరచూ తాగాలని తెలిపారు. వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

అలాగే, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే సమీప వైద్యులను సంప్రదించాలని ఎస్సై తాజుద్దీన్ సూచించారు. మండలంలోని ప్రజలు ఈ సూచనలు పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# అశ్వారావుపేట మండల సర్పంచ్ ల సంఘం నూతన అధ్యక్షుడుగా గుజ్జా. సంకుర్రావు ఎన్నిక...

**అశ్వారావుపేట:ఏప్రిల్ 17(డిడి 9 వార్త)**

ఈరోజు ఉట్లపల్లి గ్రామ పంచాయితీ లో ఉన్న కాసాని గార్డెన్స్ నందు జరిగిన సర్పంచ్ ల సమావేశం నందు ఈరోజు అశ్వారావుపేట మండల నూతన సర్పంచ్ ల సంఘం ఎన్నికను నిర్వహించటం జరిగింది. అశ్వారావుపేట మండల సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు గా గుజ్జా సంకుర్ రావు (కన్నాయిగూడెం సర్పంచ్) ప్రధాన కార్యదర్శి గా :మడకం నాగేశ్వరరావు (రామన్నగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్)

**ఉపాధ్యక్షులు గా:**

1.పాయం శ్రీదేవి (గుమ్మడివల్లి సర్పంచ్ )

2.మడకం కుమారి (నారాయణపురం సర్పంచ్ )

3.సత్యం లక్ష్మి కుమారి (ఉట్లపల్లి సర్పంచ్ )

గౌరవ అధ్యక్షులుగా :వగ్గేల లక్ష్మణరావు (కొత్త మామిళ్ళ వారిగూడెం సర్పంచ్ )

కోశాధికారి గా :కోర్స రాజేష్ (తిరుమలకుంట సర్పంచ్)

మరియు ఇతర సర్పంచ్ ల సంఘం సభ్యులను రెండు సంవత్సరాల కాలమునకు ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది.

మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులుగా గుజ్జా సంకుర్ రావు, మడకం నాగేశ్వరరావు లు మాట్లాడుతూ మా పైన నమ్మకంతో అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శి గా భాద్యతలు ఇచ్చినందుకు గౌరవ సర్పంచ్ గార్లకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయటం జరుగుతుంది. అశ్వారావుపేట మండలంలో సర్పంచ్ లుసమస్యల పరిష్కారం కోసం మా వంతుకృషిచేయటంజరుగుతుంది.గ్రామపంచాయతీ ల అభివృద్ధి విషయంలో, ప్రజల సమస్య లను పరిష్కారం విషయంలో రాజీ పడే సమస్య లేదుఅని. పంచాయితీసర్పంచ్ అందరు వారి సమస్య లను మా దృష్టికి తీసుకొని వస్తే సమస్య పరిష్కారం అయ్యే విధంగా మాన సర్పంచ్ ల సంఘం సపోర్ట్ ఉంటుంది. కొంతమంది సర్పంచ్లు ను కొంతమంది పంచాయితీ కార్యదర్శిలు కావాలనే వేధింపులకు గురి చేయటం జరుగుతుంది. అలాంటి గౌరవ కార్యదర్శి లను తమ తీరు మారకపోతే సర్పంచ్ ల సంఘం తరఫున ఎం

# కార్మికసంఘం నాయకుడి అజాగ్రత్త పనులతో గని నందు తప్పిన పెను ప్రమాదం..

- ఆప్టికల్ ఫైబర్ కేబుల్ తెగిపోవడంతో రెండు షిఫ్టు లలో నిలిచిన సాప్ సేవలు..
- లారీల GPS విధానం కోసం ఏర్పాటుచేసిన వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ స్తంభాలు ధ్వంసం..
- నిర్లక్ష్యంగా వాహనం నడిపిన సంఘం నాయకుడిపై విచారణ చేపట్టి..
- భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యం చర్యలు చేపట్టాలి.



**మణుగూరు.ఏప్రిల్ 17 (డి డి 9వార్త)**

మణుగూరు సింగరేణి ఏరియా కొండాపురం భూగర్భ గని నందు యం వి డ్రైవర్ గా విధులు నిర్వహించే రవి కుమార్ బుధవారం రాత్రి షిఫ్ట్ లో అజాగ్రత్తగా విధులు నిర్వహించడం మూలంగా పెద్ద ప్రమాదం తప్పడంతో పాటు గురువారం మొదటి, రెండవ షిఫ్ట్ లలోసాప్ సేవలు పూర్తిగా నిలిచిపోవడం వల్ల గని సింగరేణి రెగ్యులర్ కార్మికులతో పాటు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం నాడు గనినందు వర్క్స్ మెన్ కమిటి సమావేశం జరిగింది. ఆ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం నుంచి పిట్ సెక్రటరీ హోదాలో సమావేశానికి హాజరై మస్టర్ ను పొంది సమావేశ అనంతరం ఇంటికి వెళ్లిపోయిన రవి కుమార్, ఓ టి (అదనపు పని గంటలు ) పేరిట రాత్రి షిఫ్ట్ కు హాజరైనాడు.. గని ప్రాంగణంలో బంకర్ దగ్గర ఉన్న కోల్ ను టిప్పర్ సహాయంతో ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 దగ్గర ఏర్పాటు చేసిన కోల్ యార్డ్ కు బొగ్గును తరలిస్తున్నాడు. సుమారు రాత్రి 3 గంటల ప్రాంతంలో అన్ లోడింగ్ కోసం యార్డ్ దగ్గరకు వచ్చి లిఫ్ట్ సహాయం తో అన్ లోడ్ చేసి లారీ వెనుక భాగం లో ఉన్న లిఫ్ట్ ను కిందికి దించకుండా అశ్రద్ధ వహించి పనులు చేపట్టడం మూలంగా యార్డ్ పక్కనే ఉన్న ఆప్టికల్ ఫైబర్ కేబుల్ పూర్తిగా తెగి సుమారు 50 మీటర్ల వరకు కిందకు పడిపోయినా.. ఆయన అలానే వాహనం నడుపుతూ గని దగ్గరకు చేరుకున్నాడు. లిఫ్ట్ కిందకి దిగి ఉండకపోవడం వలన లారీల జిపియస్ సిస్టమ్ కోసం ఏర్పాటు చేసిన వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ కు లారీ లిఫ్ట్ వెనుక భాగం బలంగా తగలడంతో స్తంభాలు రెండు పడిపోయినట్టు దృశ్యాలు కనిపిస్తున్నాయి. వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ స్తంభాల పక్కనే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల నిలిచే చెక్ పోస్ట్ ఉండడం ఆ సమయాల్లో సెక్యూరిటీ గార్డ్ కొంత లోపలికి ఉండడం వల్ల పెద్ద ప్రమాదం తప్పినట్టు తెలియవస్తుంది. వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ కు ఎల్ టి డొమెస్టిక్ పవర్ సరఫరా ఉండడం పెద్ద ప్రమాదం తప్పడమే అని కార్మికులు అభిప్రాయ పడుతున్నారు. పక్కనే ఉన్న హెచ్.టి లైన్ కు కనుక లారీ వెనుక బకెట్ తగిలి ఉంటే వాహనం దగ్దమై మనిషి మసి బొగ్గుగా మారేవాడని ఘటన చూసిన కార్మికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆప్టికల్ ఫైబర్ కేబుల్ పైనే సాప్ ఆధారపడి ఉండడం వల్ల రెండు షిఫ్ట్ లలో గని నందు సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. గతంలో కూడా ఇదే కార్మికుడు గని ఫ్యాన్ హౌస్ కు వెళ్ళే దారిలో లోడర్ తో అజాగ్రత్తగా పనులు నిర్వహించడం వల్ల హెచ్.టి లైన్ కు లోడర్ బకెట్ తగిలించడం గని నందు వాకిమ్ సర్క్యూట్ సిస్టమ్ మెరుగుగా పని చేయడం మూలంగా ఇన్ డోర్ సబ్ స్టేషన్ లో పవర్ ట్రిప్ కావడం వల్ల ఆ రోజు పెద్ద ప్రమాదం తప్పి ప్రాణాలనుంచి బయట పడ్డాడు అని కార్మికులు చర్చించుకుంటున్నారు. గుర్తింపు కార్మిక సంఘం కు గనినందు నాయకుడిగా కొనసాగుతుండడం వల్ల ఆయన ఆగడాలకు హద్దు లేకుండా పోతుందని, రక్షణకు విఘాతం కలిగించే అనేక పనులు చేపడుతున్నా గని అధికారులు ఆయన పై ఎందుకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని గని కార్మికులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణలో స్వల్ప తప్పు దొర్లితేనే కార్మికులకు లెటర్ లు ఇస్తూ భయబ్రాంతులకు గురి చేసే గని అధికారులు గుర్తింపు కార్మిక సంఘం నాయకుడు చేసే రక్షణ ఉల్లంఘన తప్పులు కనపడటం లేదా అని కార్మికులు విమర్శిస్తున్నారు..రక్షణ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్నా గని యాజమాన్యం ఎందుకు గుర్తింపు కార్మిక సంఘం నాయకుడిని పట్టించుకోవడం లేదని కార్మికులు విమర్శిస్తున్నారు. గుర్తింపు కార్మిక సంఘం నాయకులకు రక్షణ నిబంధనలు ఒక విధంగా సామాన్య కార్మికుడికి మరో విధంగా వ్యవహరించడం సరికాదని కార్మికులు అందరినీ సమానంగా చూడవలసిన భాధ్యత సంబంధిత అధికారుల పైనే ఆధార పడి ఉంటుంది. రక్షణ నిబంధనలను ఎవరు అశ్రద్ధ చేసిన ప్రాణాలకు ప్రమాదంగా మారే అవకాశాలు లేకపోలేదు.రక్షణ సూత్రాలు అందరికి సమానంగా ఉండాలి. రక్షణ నిబంధనలకు విఘాతం కలిగించే వారిని ప్రోత్సహిస్తే సంస్థ నష్టపోవడమే కాకుండా, తోటి కార్మికుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు.. ఇకనైనా పై స్థాయి అధికారులు దృష్టి సారించి ఇలాంటి తప్పిదాలు జరుగకుండా తగు చర్యలు చేపట్టాలని, బుధవారం రాత్రి షిఫ్ట్ లో జరిగిన ఘటన పై సమగ్ర విచారణ చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు గని నందు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





# భద్రాద్రి పునర్నిర్మాణానికి అడుగులు

- -రామాలయంలో ప్రారంభమైన తరలింపు పనులు

**భద్రాచలం, ఏప్రిల్ 17 , డిడి9 వార్త**

భద్రాచలంలో వచ్చే నెల నుంచి రామాలయ అభివృద్ధి పనులు ప్రారంభం కానుండటంతో శుక్రవారం నుంచి రామాలయంలో స్వామి వారి తిరువీధి సేవలకు ఉపయోగించే పలు వాహనాలను తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ క్రమంలో సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనంతో పాటు పలు వాహనాలు రంగనాయకుల గుట్టపై ఉన్న ధాన్య మందిరం, రంగనాథ స్వామి వారి ఆలయంలోకి తరలించారు. అలాగే ఈ నెల 26 రామాలయంలో కీలక ఘట్టం చోటు చేసుకోనుంది. రామాలయంలోని దక్షిణం వైపు ఉన్న ఉప ఆలయాల్లోని విగ్రహాల తరలింపు కు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే లక్ష్మీతాయారు ఆలయంలోని అమ్మవారిని, ఆండాళ్ళమ్మవారిని ఆలయంలోని అంతరాలయంలోకి తరలించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే అంతరాలయంలో ఇందుకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం రూ.351 కోట్లను



చేపట్టబోయే పనులకు వచ్చే నెల నుంచి శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకోసం రామాలయ ఆవరణలోని ప్రస్తుతం ఉన్న చిత్రకూట మండపం, దక్షిణం వైపు ఉన్న రామానుజకూటం, ఉప ఆలయాలతో పాటు ప్రస్తుతం ఉన్న ప్రసాదాల కౌంటర్, ఉత్తరం వైపు ఉన్న నిత్యకల్యాణ మండపం, ఇతర నిర్మాణాలను తొలగించి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ తొలగింపు పనులను రూ.4 కోట్లతో చేపట్టేందుకు అంచనాలను రూపొందించారు. కాగా బుధవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సైతం సమీక్షించి తొలగింపు పనులను త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో తరలింపు పనులను శుక్రవారం నుంచి అధికారులు ప్రాథమికంగా ప్రారంభించారు.

# నేడే ములుగులో హిందూ సమ్మేళనం..

- హాజరు కానున్న శ్రీ కమలానంద భారతి స్వామీజీ
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఉత్సవ సమితి



**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగులో హిందూ సమ్మేళనంలో భాగంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ తెలిపారు. సభ్యులతో కలిసి ఈనెల 18న ములుగులోని మంజునాథ పురం (రావణవధ ఉత్సవ స్థలం) ఆవరణలో జరుగనున్న సభా ప్రాంగణాన్ని శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ములుగులో జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమానికి శ్రీ భువనేశ్వరి దేవి పీఠాధిపతులు శ్రీ శ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ, ధర్మజాగరణ అఖిల భారత సహ సంయోజక్ ఏలె శ్యాంకుమార్ జీ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులు, మండలంలోని వివిధ గ్రామాల్లో జాగరణ చేపట్టామని వెల్లడించారు. వేలాది సంఖ్యలో సభకు తరలిరానున్నారని అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనాలని, ఇంటింటికీ పంపిణీ చేసిన నవధాన్యాలను తీసుకువచ్చి యాగంలో సమర్పించాలని సూచించారు. సమ్మేళనానికి హాజరయ్యే ప్రజలకు వివిధ గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బిట్స్ స్కూల్ గ్రౌండ్ లో, బైక్ లకు సాధన స్కూల్ వెనుక భాగంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని, సుమారు పది వేల మందికి సరిపడే విధంగా సభాప్రాంగణంలో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. సాయంత్రం 4గంటలకు ప్రారంభమయ్యే హిందూ సమ్మేళనం కార్యక్రమంలో భాగస్వాములై సభను సక్సెస్ చేసేందుకు అధిక సంఖ్యలో తరలిరావాలని కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కర్ర రాజేందర్ రెడ్డి, వాంకుడోతు జ్యోతి, దిడ్డి రాజ్ కుమార్ , చింతలపూడి భాస్కర్ రెడ్డి, సిరికొండ బలరాం, దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, బాణాల సుధాకర్ , ఇమ్మడి రాకేష్ యాదవ్, ప్రకాష్, కొత్తపల్లి బాబురావు, గొల్ల కుమార్, కొత్తపల్లి పోషన్న, కంది జీవన్ రెడ్డి, , సభావట్ రమేష్ డాక్టర్ సకినాల జీవన్ చంద్రం,, మేకుల సంపత్, గొర్రెకుంట అయిలు మల్లు, దాసు రాములు, గొల్ల కుమార్, వేములపల్లి రాజు, పాలకుర్తి తిరుపతి, పులి ప్రకాష్, జక్కుల వేణు, మేడుదుల మమన్, జక్కుల వేణు తొడుపునూరీ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్రాల చెరువు గ్రామంలో" కొర్రాజుల జాతర సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాలొన్న BRS నియోజకవర్గ నాయకురాలు వగ్గేల పూజ....



**అశ్వరావుపేట:ఏప్రిల్ 17(డిడి 9 వార్త)**

ఈ రోజున అశ్వారావుపేట మండలం లోని గుర్రాల చెరువు గ్రామంలో వేంచేసి ఉన్న, గ్రామస్థుల ఆరాధ్య దైవం శ్రీ కొర్రాజుల స్వామి వారి మహా జాతర సందర్భంగా గ్రామస్థుల ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ జాతరలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉంటూ మున్ముందు మరిన్ని జాతరలు నిర్వహించుకోవాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడవర్తి వెంకటేశ్వరావు, మందపాటి మోహన్ రెడ్డి, సంకుల స్వరూప, బిఆర్ఎస్ యువ నాయకులు చందా కుమారస్వామి, భూక్యా ప్రసాద్, మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్, నవీన్ , పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ప్రజాసమస్యలపై పట్టింపులేని ప్రజాపాలన..?

- మండల సభకు అరకొరగా అధికారులు హాజరు
- ప్రజల అర్జీలు చర్చించని పరిస్థితి
- తూ తు మంత్రంగా మారిన ప్రగతి ప్రణాళిక
- గైర్హాజరైన అధికారులపై చర్యలేవి..?
- తాడ్వాయి మండలంలో సమీక్ష సమావేశం
- మార్కెట్ కమిటీ హాల్‌లో సమావేశం నిర్వహణ
- కీలక శాఖల అధికారులు గైర్హాజరు
- వైద్య, విద్య, ఎన్ఆర్ఈజీఎస్, ఐకేపీ అధికారులు కనిపించరు
- గ్రామ సమస్యలు ఎవరికి పట్టవు..?
- తాగునీటి సమస్యలపై స్పందన శూన్యం
- ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామాలకు రాని పరిస్థితి



**ఏటూరునాగారం క్రైమ్,ఏప్రిల్ 17 (డీడీ9 వార్త):**

ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయిలో తుత్తి మంత్రంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల స్థాయి సమావేశాలకు అధికారులు అరకొరగా హాజరవుతుండటంతో ప్రజల అర్జీలు చర్చకు కూడా రాకుండానే ముగుస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల తాడ్వాయి మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలువురు కీలక శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శులు, తహశీల్దార్, ఎంపీడీఓ, వ్యవసాయ శాఖ అధికారులు హాజరైనప్పటికీ, వైద్య శాఖ, విద్యాశాఖ, ఎన్ఆర్ఈజీఎస్, ఐకేపీ, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ వంటి శాఖల అధికారులు గైర్హాజరు కావడం గమనార్హం. ప్రజలు సమర్పించిన అర్జీలపై సరైన చర్చ లేకపోవడం, వాటి పరిష్కారంపై స్పష్టత లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ, సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామాలకు వెళ్లి పరిస్థితులను పరిశీలించిన దాఖలాలు లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా, ఎంపీడీఓ కార్యాలయానికే పరిమితమవుతూ గ్రామాల పర్యటనలు చేయడం లేదని, ఎంఈఓలు కూడా పాఠశాలలను సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించడం లేదని స్థానికులు చెబుతున్నారు. దీంతో గ్రామస్థాయి సమస్యలు మరింత పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తమవుతోంది.

గ్రామసభలలో అయినా సర్పంచులు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నప్పటికీ, మండల స్థాయి సమావేశాల్లో మాత్రం "వచ్చామా... వెళ్లామా..." అన్నట్టుగా కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

**కలెక్టర్ జోక్యం కోరుతున్న ప్రజలు**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను కేవలం పేరుకే నిర్వహిస్తున్నారని, దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామసభలు, మండల సభలు సమర్థవంతంగా నిర్వహించి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



# భాజపా ఎంపీ వ్యాఖ్యలపై పార్లమెంట్ వద్ద కడియం కావ్య ధర్నా

**జనగామ ఏప్రిల్ 17(డిడి 9వార్త) బ్యూరో**

భాజపా ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చిన వ్యాఖ్యలను నిరసిస్తూ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ మకర ద్వారం వద్ద కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "బీజేపీ క్షమాపణలు చెప్పాలి", "తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలి" అంటూ నినాదాలతో పార్లమెంట్ ప్రాంగణం మార్మోగింది. తేజస్వీ సూర్యతో పాటు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని కడియం కావ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ దశాబ్దాల ఉద్యమం, ఎన్నో బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం దురదృష్టకరమని అన్నారు. ఇది తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీసిందని మండిపడ్డారు.

రాజకీయంగా నష్టం తెలిసినా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పెద్ద మనసుతో తెలంగాణ రాష్ట్రాన్ని కల్పించారని పేర్కొన్నారు. బీజేపీ నేతలు తెలంగాణ పట్ల నిరంతరం వ్యతిరేక ధోరణి ప్రదర్శిస్తున్నారని, 'బ్లాక్ డే' వంటి వ్యాఖ్యల ద్వారా ప్రజల భావోద్వేగాలను అవమానిస్తున్నారని విమర్శించారు. తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం బేషరతుగా క్షమాపణ చెప్పాలని కడియం కావ్య డిమాండ్ చేశారు.ఇ కార్యక్రమంలో ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి బలరాం నాయక్, మల్లు రవి,తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో ఈనెల 22న బి ఆర్ ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం..

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు..
- బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు.



**మణుగూరు.ఏప్రిల్ 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని ప్రధాన రహదారి ప్రక్కన,సీతా రామ థియేటర్ ఎదురుగా

ఈనెల 22న ఉదయం 9.00 గంటలకు నూతన BRS పార్టీ మండల మరియు పట్టణ కార్యాలయ ప్రారంభోత్సవం కలదు. ఈ కార్యక్రమానికి BRS పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై, నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. కావున మణుగూరు మండల మరియు పట్టణ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ PACS అధ్యక్షులు,TBGKS నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, SC, ST, BC, మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము అని రేగా కాంతారావు వ్యక్తిగత సహాయకుడు మహేశ్వరం సాయినాథ్ తెలిపారు.

## పార్లమెంట్‌లో తెలంగాణపై వ్యాఖ్యలు...
# బీజేపీపై ఎర్రబెల్లి ఆగ్రహం



**పాలకుర్తి ఏప్రిల్ 17(డిడి 9 వార్త)**

తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్రంగా ఖండించారు తెలంగాణ రాష్ట్రం అనేక మంది త్యాగాలతో కొట్లాడి ప్రజల పోరాటంతో సాధించబడిందని ఎవరి దయతోనో ఏర్పడలేదని ఆయన స్పష్టం చేశారు పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్‌తో పోల్చడం రాష్ట్ర ప్రజలను అవమానించడమేనని మండిపడ్డారు ఇలాంటి వ్యాఖ్యలు నిండు సభలో చేసినప్పటికీ ఖండించకుండా కూర్చున్న తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల వైఖరిని ఆయన తప్పుబట్టారు. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఇతర బీజేపీ ఎంపీలు ఈ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ఎవరు అనుచిత వ్యాఖ్యలు చేసినా ప్రజలు సహించరని హెచ్చరించిన ఆయన, బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తుంచుకుంటుందని అన్నారు తక్షణమే తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు





# ఎర్రబెల్లి చొరవతో స్వయం ఉపాధికి బాటలు

- **ఎగ్ కార్ట్స్ పంపిణీతో పేదలకు ఉపాధి అవకాశం**

**పాలకుర్తి ఏప్రిల్ 17(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గంలోని స్వయం ఉపాధిని ప్రోత్సహించే దిశగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో ఎగ్ కార్ట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు దేవరుప్పుల మండలంలో నేడు 25 మంది లబ్ధిదారులకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశారు ఉపాధి కోసం ఎదురుచూస్తున్న పేదలకు చిన్న వ్యాపారాల ద్వారా ఆదాయం పొందే అవకాశాన్ని కల్పించడం లక్ష్యమని ఆయన తెలిపారు నియోజకవర్గానికి ఎగ్ కార్ట్స్ అందించేందుకు NECC చైర్పర్సన్ అనురాధ దేశాయ్ ను సంప్రదించగా ఆమె స్పందించి కార్ట్స్ పంపించారు మొత్తం నియోజకవర్గంలో సుమారు 110 ఎగ్ కార్ట్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా ముఖ్య నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు



## రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి"
# నినాదం రేవంత్‌పై పల్లా విమర్శలు

**జనగామ ఏప్రిల్ 17:(డిడి 9 వార్త ) బ్యూరో**

సీఎం రేవంత్ రెడ్డి వైఖరిపై జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. మెడిగడ్డ ప్రాజెక్టును గతంలో పనికిరాదని వ్యాఖ్యానించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం అదే ప్రాజెక్టు వద్ద హడావిడి చేయడం రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.



జగిత్యాల మండలం లక్ష్మీపురం, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల నర్సింహులపల్లి గ్రామాల్లో ఈ నెల 20న జరగనున్న కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులను గతంలో విమర్శించిన వారు, ఇప్పుడు వాటినే తమ విజయాలుగా చూపించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ప్రాజెక్టుల వద్ద ఫోటోలు దిగడం నాటకమని విమర్శించారు.

రైతుబంధు వంటి పథకాలతో రైతులకు పెట్టుబడి సహాయం అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. హామీలు ఇవ్వడం సులువు కానీ అమలు చేయడం కష్టం అని, రేవంత్ ప్రభుత్వం ఆ విషయంలో విఫలమైందని అన్నారు.

రేవంత్ పోవాలి, కేసీఆర్ రావాలి అనే నినాదంతో జైత్రయాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుంచి కార్యకర్తలు పాల్గొని ఐక్యత చాటాలని సూచించారు.

కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీతక్కపై అసత్య
# ప్రచారాలు ఆపాలి

- **జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 17**

ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బి.ఆర్.ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు.

శుక్రవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ——మంత్రి సీతక్కపై గత కొన్ని రోజులుగా బి.ఆర్.ఎస్ నాయకులు సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేసిన మొబైల్ ఫోన్ల విషయంలో అవినీతి జరిగిందని అబద్ధపు కథనాలు సృష్టిస్తూ మంత్రి ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

బి.ఆర్.ఎస్ పార్టీ అధికారిక పేజీల్లోనే తప్పుడు వార్తలు పోస్టు చేయడం దారుణమని, అలాంటి చర్యలకు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ బాధ్యత వహించాల్సిందేనని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపించారని, ఆరోపణలకు ఆధారాలు ఉంటే కోర్టులో నిరూపించాలని సవాల్ విసిరారు.

"నోటీసులు ఎందుకు పంపారు అని ప్రశ్నించడం అవివేకం. దమ్ముంటే నోటీసులకు సమాధానం ఇవ్వాలి" అని నాగమణి స్పష్టం చేశారు. ఆధారాలు లేక భయపడి నోటీసులు వెనక్కి తీసుకోవాలని కోరడం హాస్యాస్పదమని విమర్శించారు.

ఇకనైనా బి.ఆర్.ఎస్ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అసత్య ప్రచారాలకు తెరదించాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సూదిరెడ్డి జయమ్మ, తోకల అహల్య, అనిత, వజ్రమ్మ, ప్రమీల, ఎండి. మాజిత, రమ్య, కృప తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన పాఠశాలల్లో ప్రవేశాల పెంపే లక్ష్యం: ఐటీడీఏ పీఓ బి. రాహుల్

- **-నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
- **వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి**
- **-వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు దిశానిర్దేశం**



**భద్రాచలం ఏప్రిల్ 17 (డిడి9 వార్త)**

రాబోయే విద్యా సంవత్సరంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను గణనీయంగా పెంచాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) బి. రాహుల్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక వసతి సౌకర్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఈ విషయంలో అశ్రద్ధ వహించే ఉపాధ్యాయులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

శుక్రవారం సాయంత్రం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని హెచ్ఎంలు, వార్డెన్లు, ప్రిన్సిపాల్‌లతో పీఓ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు: పరీక్షల అనంతరం పేరెంట్స్ మీటింగ్: ప్రాథమిక పాఠశాలల్లో పరీక్షలు ముగియనున్న తరుణంలో వెంటనే ప్రోగ్రెస్ రిపోర్టులు సిద్ధం చేయాలని పీఓ సూచించారు. పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి వారికి సన్మాన కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని కలిగించాలని కోరారు. వేసవి సెలవుల్లో పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పన: పాఠశాలల్లో ఏవైనా మైనర్, మేజర్ మరమ్మతులు ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అవసరమైన చోట ఫ్యాన్లు, ట్యాబ్లెట్లు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి అన్ని పాఠశాలలకు గ్రీన్ చాక్ బోర్డులు, డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేస్తామన్నారు. ఖమ్మం SOE, భద్రాచలం COE కళాశాలలకు కంప్యూటర్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

**బడిబాట - ప్రత్యేక శిక్షణ:** 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా గ్రామాల సందర్శన చేపట్టాలని, విద్యార్థులకు అందిస్తున్న కాస్మెటిక్ ఛార్జీలు, యూనిఫాం, మెనూ, క్రీడా సౌకర్యాల గురించి వివరించాలన్నారు. ఈ వేసవిలో 60 మంది బాలికలు, 60 మంది బాలురకు క్రీడలతో పాటు ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ అంశాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

అనుమతి లేకుండా వెళ్తే చర్యలు: సిబ్బంది ఎవరూ అనధికారికంగా సెలవులపై వెళ్లకూడదని, ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి అని పీఓ స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీడీ (ట్రైబల్ వెల్ఫేర్) అశోక్, ఏసీఎంఓ రమేష్, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, ఏఓ నరేందర్ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.